సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు

దక్కని పీస్ రేటు

విద్యుత్ శాఖలో ప్రతి నెలా ఇంటింటికీ వెళ్లి విద్యుత్ బిల్లులు అందించే మీటర్ రీడర్లకు అందాల్సిన మేరకు పీస్ రేటు అందడం లేదు. ఇవ్వాల్సిన మొత్తంలో కోత విధించి చెల్లిస్తున్నారు. ఏళ్లుగా పని చేస్తున్నా పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలకూ నోచుకోవడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు...

- పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలూ కరువు - విద్యుత్ శాఖలో మీటర్ రీడర్ల ఇబ్బందులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని కర్నూలు ఆపరేషన్ సర్కిల్‌లో 527 మంది మీటర్ రీడర్లు పని చేస్తున్నారు. కర్నూలు పట్టణంలో 52 మంది, కర్నూలు రూరల్‌లో 63 మంది, నందికొట్కూరు పరిధిలో 54 మంది, డోన్ పరిధిలో 53, బనగానపల్లె పరిధిలో 64 మంది, నంద్యాల పరిధిలో 55 మంది, ఆళ్లగడ్డ పరిధిలో 34 మంది, ఆదోని పరిధిలో 73 మంది, ఎమ్మిగనూరు పరిధిలో 52 మంది, పత్తికొండ పరిధిలో 27 మంది మీటర్ రీడర్లుగా పని చేస్తున్నారు. ప్రతి నెలా మొదటి వారంలో ఇంటింటికీ వెళ్లి విద్యుత్ మీటర్ల రీడింగ్ తీసి వినియోగదారులకు బిల్లులు అందజేస్తున్నారు. మొత్తం 12,24,855 విద్యుత్ కనెక్షన్ల రీడింగ్ తీస్తున్నారు. వారికి ఒక్కో బిల్లుకు పీస్ రేటును వారికి చెల్లించాల్సి ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఒక్కో బిల్లుకు రూ.6.80 చొప్పున చెల్లించాల్సి ఉంది. అందులో రీడింగ్ తీసినందుకు రూ.4.13, పేపర్ కోసం రూ.0.15, రిబ్బన్ కోసం రూ.0.15, అడ్మినిస్ట్రేషన్ ఛార్జీల కింద రూ.0.39, పిఎఫ్ కోసం రూ.0.54, ఇఎస్ఐ కోసం రూ.0.13, సూపర్ విజన్ ఛార్జీల కింద రూ.0.27, జిఎస్‌టిగా రూ.1.4 చెల్లించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో బిల్లుకు రూ.7.04 చొప్పున చెల్లించాల్సి ఉంది. అందులో రీడింగ్ తీసినందుకు రూ.4.27, పేపర్ కోసం రూ.0.15, రిబ్బన్ కోసం రూ.0.15, అడ్మినిస్ట్రేషన్ ఛార్జీల కింద రూ.0.41, పిఎఫ్ కోసం రూ.0.56, ఇఎస్ఐ కోసం రూ.0.14, సూపర్ విజన్ ఛార్జీల కింద రూ.0.28, జిఎస్‌టిగా రూ.1.8 చెల్లించాలి. అయితే ఏజన్సీలు చెల్లించాల్సిన మొత్తంలో ఒక్కో బిల్లుకు 50 పైసల నుంచి 60 పైసల వరకూ కోత విధించి చెల్లిస్తున్నారు. ఒక్కో మీటర్ రీడర్ నెలకు 2వేల నుంచి 3వేల వరకూ బిల్లులు తీస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకూ కోత విధిస్తున్నారు. దానికి తోడు పిఎఫ్ సక్రమంగా జమ చేయడం లేదు. ఇఎస్ఐ కూడా చెల్లించడం లేదు. ప్రస్తుతం రెండు నెలల నుంచి ఇవ్వాల్సిన పీస్ రేట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మీటర్ రీడర్లకు ఒప్పందం ప్రకారం పీసు రేటు చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారు. గతంలో 15 రోజులు రీడింగ్ తీస్తుండగా ప్రస్తుతం ఆ పనిని ఏడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. పాలకులు మారుతున్నా, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా విద్యుత్ శాఖలో మీటర్ రీడర్లను పట్టించుకోవడం లేదు. తమకు పీస్ రేటును సక్రమంగా చెల్లించాలని, తమ సమస్యలను పరిష్కరించాలని మీటర్ రీడర్లు ఇప్పటికే దశల వారీగా పోరాటాలు నిర్వహించారు.

ఒప్పందం ప్రకారం చెల్లించాలి

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మీటర్ రీడర్ల బతుకులు మాత్రం మారడం లేదు. మీటర్ రీడర్లకు ఒప్పందం ప్రకారం పీస్ రేటు చెల్లించాలి. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా వర్తింపజేయాలి. ఇప్పటికే దశల వారీగా ఆందోళనలు నిర్వహించాం. ప్రభుత్వం ఇప్పటికే స్పందించి మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం.

- జె.యూనుస్, మీటర్ రీడర్ల సంఘం నాయకులు

దళిత గోవిందమ్మ ఘటనపై

జిల్లావ్యాప్త ఉద్యమం

- 23 నుంచి 27 వరకు దశల వారి ఆందోళన
- స్పందించకుంటే కల్లుకుంట ముట్టడి
- రాజకీయ పార్టీల వైఖరి స్పష్టం చేయాలి
- రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో మాదిగ గోవిందమ్మను నిర్బంధించి లాక్కెళ్లి, బట్టలూడదీసి కరెంటు స్తంభానికి కట్టి కొట్టి చంపాలని చూసిన ఘటనలో పాత్రధారులు, సూత్రధారులు అందరిపైన కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో రాజకీయ పార్టీలు, దళిత, మహిళ, గిరిజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమా వేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు అధ్యక్షత వహించారు. ఈనెల 23 నుంచి 27 వరకు జిల్లా వ్యాప్త ఆందోళన కార్యక్రమాలుంటాయని తీర్మానించారు. ప్రముఖ సామాజిక విశ్లేషకులు కొమ్ముపాలెం శ్రీనివాస్, ఆర్‌టిఐ యాక్టివిస్ట్ ఎన్‌కె.జయన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళ ఐక్యవేదిక నగర అధ్యక్షులు సుమలత, ఎపి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పిఎస్.సుజాత, ఎంఆర్‌పిఎస్ లీగల్ సెల్ నాయకులు హుస్సేన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రంగప్ప, కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్‌బాష, వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాముడు, కాటికాపర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ, కెవిపిఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకులు కె.రంగమ్మ, జిల్లా నాయ కులు విజయమ్మ, జయమ్మ, ఆటోవర్కర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, చర్మకార వృత్తిదారు ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.చక్రపాణి, ఆర్. హనుమంతు, స్కావెంజర్స్ కార్మిక హక్కుల పోరాట సంఘం జిల్లా కన్వీనర్ గురుస్వామి, కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్, అధ్యక్షులు యేసురాజు మాట్లా డారు. ఈనెల 12న కల్లుకుంట గ్రామంలో మాదిగ గోవిందమ్మపై చరిత్రను తిరగరాస్తూ దుశ్శాసన పర్వం కొనసాగిందన్నారు. కైర్లంజిలో తల్లి కూతుర్లను ఏరకంగా బట్టలూడదీసి నగ్నంగా తిప్పి సామూహిక అత్యాచారం జరిపి హత్య చేశారో, దాన్నే కల్లుకుంట గ్రామంలో పునరావృతం చేసే ప్రయత్నం చేశారన్నారు. పోలీసులు అడ్డుకుని రక్షించినా, బట్టలూడ దీసి కొట్టిన అవమానాన్ని మాత్రం ఆపలేక పోయారని అన్నారు. ఘటన అనంతరం కేసును నమోదు చేయడంలోనూ నిర్లక్ష్యం కొనసాగిం దన్నారు. కేసు నమోదు చేసి కొందరినే అరెస్టు చేశారన్నారు. ఆర్థిక ఆధిపత్య మదంతో దాడిచేసి, దాడికి ప్రోత్సహించిన మరో 20 మందిని వదిలేసారన్నారు. ఘటన పూర్వ రంగాన్ని, ఘటనను సంపూర్ణంగా త్రీమెన్ కమిటీ ద్వారా అధ్యయనం చేసి, ప్రేరేపించిన వాళ్లతో పాటు ప్రత్యక్షంగా పాల్గొన్న అందరిపైన కేసు నమోదు చేయాలన్నారు. ఇంతటి దుర్మార్గమైన ఘటనలో రాజకీయ పార్టీల వైఖరేమిటో తేల్చాలని, మాదిగ గోవిందమ్మకు అండగా నిలవాలని కోరారు.

'దళిత గిరిజన ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీకి కన్వీనర్‌గా ఎండి ఆనంద్ బాబును ఎన్నుకున్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 23న సోమవారం ఐజి ఎస్‌పిలను కలిసి సమస్యను విన్నవించాలని, 25న అన్ని మండల కార్యాలయాల్లో వినతులిచ్చి సమస్య తీవ్రతను తెలియజేయాలని, 27న ఆర్‌డిఒకార్యాలయం ముందు ఆందోళన నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ సమస్య పట్ల అధికారులు స్పందించి అందరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే చలో కల్లుకుంట కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు.'

నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

సమాజాన్ని చైతన్య పరిచిన గురజాడ

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

సాహిత్యంతో సమాజాన్ని చైతన్య వంతం చేసిన మహాకవి గురజాడ అప్పారావు అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష కొనియాడారు. శనివారం మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భాష వాడుక భాష కోసం గిడుగు రామ్మూర్తి తో కలిసి పోరాడిన మహా యోధుడు గురజాడ అని తెలిపారు. రచనలు, దేశభక్తి గేయాలు సమాజంలో ఉండే రుగ్మతలను రూపు మాపేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జెసి డాక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఒ చిరంజీవి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూనెల మంట..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వంట నూనెలలు సల సల కాగుతున్నాయి. లీటరు ప్యాకెట్‌పై రూ.20 నుంచి రూ.30 వరకూ ఒక్కసారిగా ధరలు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల దిగుమతి సుంకం పెంచింది. ఈ నేపథ్యంలో ధరలు అమాంతంగా పెరిగాయి. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు కొండదిగనంటున్నాయి. తాజాగా కూరగాయల ధరలు కూడా అదే బాటలో ఉన్నాయి. అయితే ఇప్పటికే నిల్వ ఉన్న సరుకును కూడా అధిక ధరలకు విక్రయించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కొంత మంది వ్యాపారులు నోస్టాక్ బోర్డును పెట్టి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. తాజా ధరల పెరుగుదలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా వినియోగదారులపై నెలకు రూ.5 కోట్ల అదనపు భారం పడుతోంది. సన్‌ఫ్లవర్ నూనె 15 లీటర్ల డబ్బా ఖరీదు గత వారం వరకు రూ.1,730 ఉండగా తాజాగా అది రూ.2వేలకు చేరింది. లీటరు ప్యాకెట్ ధర రూ.108 నుంచి రూ.125-రూ.130కి ఎగబాకింది. అంటే లీటరుపై రూ.17 నుంచి రూ.23 వరకు పెరిగింది. 15 లీటర్ల పామాయిల్ నూనె డబ్బా ధర వారం క్రితం వరకు రూ.1,530 ఉండగా, ఇప్పుడది రూ.1,730 దాటింది. గతంలో లీటరు పామాయిల్ ధర రూ.95 ఉండగా తాజాగా రూ.115కి చేరింది. లీటరుకు రూ.20 వరకు పెరిగింది. వంటనూనెలు లేకుండా ఆహార పదార్థాల తయారీని ఊహించలేం. ఇప్పుడా వంటనూనె ధరల పెరుగుదలతో సామాన్య, మధ్య తరగతుల వంటింటి బడ్జెట్ గాడితప్పే పరిస్థితి ఏర్పడింది. పూజలకు వినియోగించే వివిధ రకాల నూనెల ధరలు కూడా అమాంతంగా పెంచేశారు. మొన్నటి వరకు లీటరు ధర రూ.100 ఉండగా, అవి ఇప్పుడు రూ.125-130కి చేరాయి. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచనుందన్న సమాచారంతో మిల్లుల యజమానులు, వ్యాపారులు వంట నూనెలను బ్లాక్ మార్కెట్‌కు తరలించేశారు. రెండ్రోజుల క్రితం డబ్బులు చెల్లించుకుని డెలివరీ ఇవ్వాల్సిన ట్యాంకర్లకు సంబంధించి మొత్తాన్ని వ్యాపారులకు వ్యాపార సంస్థలు వెనక్కి ఇచ్చేశాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా డబ్బు చెల్లిస్తే సరఫరా చేస్తామని షరతు విధించాయి. దీంతో హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు పెరిగిన ధరల ప్రకారమే విక్రయాలు ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 15 లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఆయా కుటుంబాలు నెలకు సుమారు 30 నుంచి 40 లక్షల లీటర్ల వంట నూనెను వినియోగిస్తున్నట్లు అంచనా. ఒక్కసారిగా లీటరుపై కనిష్టంగా రూ.20 నుంచి రూ.30 వరకూ పెరగడం వల్ల నెలకు రూ.5 కోట్లు వరకు వినియోగదారులపై అదనపు భారం పడుతోంది.

ఫీజుల పరేషాన్ : ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు చదువుతున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం, అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి విద్యార్థులు బలిపశువులుగా మారుతున్న పరిస్థితి నెలకొంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో యాజమాన్యాల నుంచి విద్యార్థులు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఫీజులు చెల్లించాల్సిందేనంటూ యాజమాన్యాలు ఒత్తిడి చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు చెల్లించలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 50 వేల మందికి పైగా విద్యార్థులు ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, పాలిటెక్నిక్ వంటి కోర్సులను అభ్యసిస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యలో కాలేజీలో వసతులను బట్టి రూ.43 వేల నుంచి రూ.లక్షా ఐదువేల వరకూ ట్యూషన్ ఫీజు వసూలు చేస్తున్నాయి. హాస్టల్ ఫీజు కింద మరో రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకూ కాలేజీలు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. గత ఏడాదికి సంబంధించి పూర్తి ఫీజు చెల్లిస్తే తప్ప రెండో సెమిస్టర్ పరీక్షలు రాయడానికి కాలేజీ యాజమాన్యాలు ఒప్పుకోలేదు. దీంతో తల్లిదండ్రులు అప్పులు చేసి గతేడాది ఫీజులు చెల్లించారు. ఈ ఏడాది ఫీజుల పరిస్థితి ఏంటన్న బెంగ తల్లిదండ్రులను వెంటాడుతోంది.

అవీ..ఇవీ..అన్నీ..

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి సంతాప సభలను జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఆయనకు ఘన నివాళులు అర్పించారు. జిల్లా వ్యాప్తంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ ప్రారంభమైంది. అందులో భాగంగా జిల్లాలోని ఐదు ఇసుక డీసిల్టింగ్ పాయింట్లకు సంబంధించి ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్‌గా రవీంద్ర బాబు బాధ్యతలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అరకొరగా మొక్కలు నాటుతున్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ ,ప్రయివేటు విద్యాసంస్థలలో కూడా మొక్కలు నాటుతున్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజుల పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో శుక్రవారం నుంచి వారంరోజుల పాటు నిర్వహించే ప్రచార కార్యక్రమాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రారంభించారు. వందరోజుల్లో చేసిన అరకొర కార్యక్రమాల గురించి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించి ప్రచారం చేస్తున్నారు.

సిఎం సహాయనిధికి రూ.6.50 లక్షల విరాళం

కర్నూలు క్రెడాయ్ చాప్టర్ కు మంత్రి టిజి.భరత్ అభినందన

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి క్రెడాయి కర్నూలు చాప్టర్ తరుపున రూ.6.50 లక్షల విరాళం మంత్రి టిజి.భరత్‌కు చెక్కును అందజేశారు. దాతలను మంత్రి టిజి.భరత్ అభినందించారు. విపత్కర పరిస్థితుల్లో చిన్నసహాయమైనా ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకునేందుకు నిద్రాహారాలు పక్కనపెట్టి కష్టపడ్డారని అన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు.

రిబ్బన్ కట్‌చేసి అన్నక్యాంటీన్లను ప్రారంభిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత

రెండు అన్న క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కల్లూరు పరిధిలో రెండు అన్న క్యాంటీన్లను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు రిబ్బన్‌కట్ చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం ప్రజలకు అన్నం వడ్డించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.5కే పేదల కడుపు నింపే బృహత్తర కార్యక్రమానికి మళ్ళీ ఎన్డీయే ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తామన్నారు. కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో అన్న క్యాంటీన్‌ను దాదాపు రూ.10 లక్షలు వెచ్చించి, నగరంలో 5 అన్న క్యాంటీన్లను ఆధునికీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. శనివారం కల్లూరు పరిధిలో పరిమళ నగర్, సెట్కూర్ కార్యాలయం వద్దనున్న రెండు క్యాంటీన్లు ప్రారంభించగా, సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో, పాతబస్టాండ్ కొండారెడ్డి బురుజు సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్లను మంత్రి టిజి భరత్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, ఎస్ఇ వేణుగోపాల్, ఎంఇ శేషసాయి, డిఇ రాజశేఖర్, ఏఇలు దినేష్, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నుండి నిధులను రాబడుతాం

మంత్రి టిజి. భరత్

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టిజి. భరత్, వేదికపై కలెక్టర్, ఎంపీ,ఎమ్మెల్యేలు

కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే పథకాలకు నిధుల విషయంలో రాజీ పడకుండా వాటిని రాబట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి టిజి.భరత్ అన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు కూడా నివేదికలను తమకు అందజేస్తే తగు చర్యలు తీసుకుంటా మన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్, కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషు, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. మంత్రి టిజి. భరత్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాదిరిగానే జిల్లాలో అన్ని శాఖల్లో అభివృద్ధి పనులు వేగంగా జరగాలని సూచించారు. అధికారులు జవాబుదారీ తనంతో పని చేయాలన్నారు. తమిళనాడులో కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవడంలో టాప్‌లో ఉందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ఇంకా అనేక గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం కాలేదని మంత్రి, ఎంపీ దృష్టికి తెచ్చారు. కల్లూరు లోని ముజఫర్ నగర్‌లో రైతు బజార్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇన్చార్జి డిఆర్‌ఒ చిరంజీవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్, హౌసింగ్ పిడి సిద్ద లింగమూర్తి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన డిసిపిఒ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో చిల్డ్రన్స్ హోమ్‌లో స్వచ్ఛతాహిసేవ కార్యక్రమంలో భాగంగా డిసిపిఒ శారద మొక్కలు నాటారు. శనివారం పెద్దపాడు చిల్డ్రన్స్ హోమ్‌ను సందర్శించిన ఆమె మొక్కలు నాటిన అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిల్డ్రన్స్ హోమ్ ఇన్‌ఛార్జి విజయ, పంచాయతీ కార్యదర్శి అరుణ్ పాల్గొన్నారు. చిల్డ్రన్ హోమ్‌లో ఉండే బాలికలను సమావేశ పరిచి వారికి పలు ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు.

పెద్దపాడుచిల్డ్రన్స్ హోంలో మొక్కలు నాటుతున్న డిసిపిఒ శారద

కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

పాత కార్మిక చట్టాలనే కొనసాగించాలి
23న బ్లాక్ డే -కార్మిక , రైతు సంఘాల నిర్ణయం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నరేంద్ర మోడీ 29 కార్మిక చట్టాల స్థానంలో తీసుకొని వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ,రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎఐటియుసి కార్యాలయంలో ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర అధ్యక్షతన కార్మిక సంఘాలు ,రైతు సంఘాల నాయకులు సమావేశమై చర్చించారు. నాయకులు మాట్లాడుతూ 23వ తేదీ బ్లాక్ డేగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్,మునేప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2020 సెప్టెంబరు 22న పార్లమెంటులో పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపర ఆరోగ్యం- సంక్షేమం రక్షణ ,సామాజిక భద్రత అనే లేబర్ కోడ్‌లను ఆమోదించిందన్నారు. దీనికి నిరసనగా ఈనెల 23న బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనాల నిర్ణయం, బోనస్ లెక్కింపు బోనసులను సకాలంలో చెల్లింపులు, వేతనాలకు అనుబంధంగా ఉండే ఓవర్ టైం , ఇన్సెంటివ్ చెల్లింపులు, వేతనాలకోడులోకి వస్తాయని, ఇవన్నీ కొత్త లేబర్‌కోడ్స్ రూపంలో కార్చాయని అన్నారు. 14 రకాల కార్మిక చట్టాలను కలిపారని, నిర్మాణరంగం ,మోటార్ రవాణా ,బీడీ ,గనులు ,కాంట్రాక్ట్ వర్కర్లు వలస కార్మికులు ,ఓడరేవులు ,వర్కింగ్ జర్నలిస్టులు, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ తదితర సంబంధించినవి ఈ కోడ్ లోకి వస్తాయని అన్నారు. ఆయా రంగాలకు సంబంధించి ఉన్న హక్కులను ఒకటే తీసుకురావడం వల్ల ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. యజమానులకు అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉందనిఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టదాయకమైన ఈ విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించాలని పిలుపు నిచ్చాయన్నారు. రైతు సంఘాలు సంఘీభావంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు సురేంద్ర, సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు

తహశీల్దార్ల బదిలీలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో రెవెన్యూ శాఖలో తొమ్మిది మండలాలకు తహశీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష శనివారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. నంద్యాల జిల్లా నుండి కర్నూలు జిల్లాకు విచ్చేసిన తహశీల్దార్ విద్యాసాగర్ కు ఓర్వకల్లు మండలాన్ని కేటాయించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పనిచేస్తున్న రాజేశ్వరిని బదిలీ చేసి అక్కడే కలెక్టరేట్ కార్యాలయంలోని స్పెషల్ మెజిస్ట్రేట్ విభాగం సూపరింటెండెంటుగా నియమితులయ్యారు. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 42 మంది డిప్యూటీ తహసిల్దార్లకు లకు పోస్టింగ్లను ఇచ్చారు.

తహశీల్దార్ పేరు	బదిలీ స్థానం
రామాంజనమ్మ	దేవనకొండ
వెంకట్ లక్ష్మి	కర్నూల్ అర్బన్
సతీష్	హోళగుంద
ప్రసాద్‌రాజు	పత్తికొండ ఆర్‌డిఒ ఆఫీస్
శ్రీనివాస్ రెడ్డి	సి.బెళగల్
విద్యాసాగర్	ఓర్వకల్
రాజేశ్వరి	కలెక్టరేట్ సెక్షన్
విజయశ్రీ	ఏవో కలెక్టరేట్ ఆఫీస్
విజ్ఞేశ్వరిదేవి	తుగ్గలి

సమావేశంలో మాట్లాడుతున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వందరోజుల్లో ఎవరికీ మంచి చేయలేదు

మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

వంద రోజుల పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎవరికి మంచి చేయకపోగా ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి స్వగృహంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ వంద రోజుల పాలనలో రాష్ట్రంలో అరాచక దాడులు, విగ్రహాలు, శిలాఫలకాలు ధ్వంసం చేయడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే అత్యంత పవిత్రమైన తిరుపతి లడ్డుపై రాద్ధాంతం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 40 సంవత్సరాలు రాజకీయ ఇండస్ట్రీ గురించి చెప్పుకునే చంద్రబాబు సయస్యను పక్కదారి పట్టించేందుకు తిరుమల శ్రీవారిపై రాజకీయాలు మొదలు పెట్టాడని ఘాటుగా విమర్శించారు. దేశ, విదేశాల్లోని లక్షల మంది ప్రజల మనసుల్లో ఆరాధ్య దేవంగా ఉన్న వెంకటేశ్వర స్వామిని తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. లడ్డు లో మాంసపు కొవ్వు ఉందంటూ అసత్య ప్రచారాలకు తెరలేపారని చెప్పారు. పత్తికొండ ఎంపిపి నారాయణదాసు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

బన్నీ ఉత్సవాలకు తగిన జాగ్రత్తలు

- దేవరగట్టును సందర్శించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - హొళగుంద

బన్నీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. భక్తులెవరూ ఇబ్బంది పడకుండా అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. శనివారం ఆయన దేవరగట్టును సందర్శించారు. అక్టోబర్ 12న విజయదశమి సందర్భంగా బన్నీ ఉత్సవం ఎలా జరుపుకుంటారని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఒ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థీ ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. నీతి అయోగ్ ద్వారా చేపడుతున్న ఆరు అంశాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. చిరుధాన్యాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఆదోని డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, తహశీల్దార్ ప్రసాద్ రాజ్, ఎంపిడిఒ సుహాసిని, డిప్యూటీ తహశీ్దర్ నిజాముద్దీన్, ఎంఇఒ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో దిగుబడులు

- రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ సహాయకులు వేదమణి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

శిక్షణ ఇస్తున్న అధికారులు

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు జిఎం.వేదమణి సూచించారు. శనివారం మండలంలోని కంబదహాళ్ రైతు సేవా కేంద్రంలో ఎఒ ఎం.వరప్రసాద్ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటల్లో ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాఘవేంద్ర చౌదరి, కర్నూలు రైతు శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వేదమణి హాజరయ్యారు. మిరప, పత్తి, వేరుశనగ పంటల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఉద్యాన సహాయకులు రఘువీర్, సర్పంచి దస్తగిరి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యార్థితో బుట్టా రేణుక

నారాయణ స్కూల్‌లో చదువుతున్న ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామానికి చెందిన విద్యార్థి ఎం.నవీన్ కుమార్‌కు స్కూల్ ఫీజును వైసిపి ఇన్‌ఛార్జి బుట్టా రేణుక శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడారు. మెరిట్ సాధించి చదవలేని అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులు కట్టి ఉన్నత చదువులు చదవడానికి బుట్టా ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు.

బాధితులకు ప్రభుత్వ సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మాధవరం గ్రామంలో పూరి గుడిసె పాక్షికంగా దెబ్బతిన్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించినట్లు తహశీల్దార్ ఎ.రవి తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో బాధితులు లక్ష్మి, హనుమంతు దంపతులకు రూ.4 వేల చెక్కు, 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు పామాయిల్‌ను తహశీల్దార్ రవి, డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇల్లు పాక్షికంగా దెబ్బతినిందని తెలిపారు. ఈ విషయం ప్రభుత్వానికి నివేదించామని, స్పందించిన ప్రభుత్వం సహాయం అందించిందని చెప్పారు. విఆర్‌ఒ భీమయ్య పాల్గొన్నారు.

'ఆరోగ్య సూత్రాలు తెలుసుకోవాలి'

ప్రజాశక్తి - ఆదోని

రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాల గురించి గర్భిణులు, బాలింతలు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మహాదేవి తెలిపారు. శనివారం బారపేట అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మహాదేవి మాట్లాడారు. గర్భిణులు ప్రతినెలా బరువు పెరుగుతూ ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనివ్వాలని ఆకాంక్షించారు.

అంతర్జాతీయ స్థాయిలో ఆలూరు ఖ్యాతి

- సెపక్ తక్ర జాతీయ జట్టు కెప్టెన్‌గా మధు - క్రీడల్లో రాణిస్తూ తల్లిదండ్రులకు చేయూత

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు పట్టణానికి చెందిన కురువ మధు సెపక్ తక్ర ఆటలో రాణిస్తూ జాతీయ జట్టు కెప్టెన్‌గా ఎంపికై ఆలూరు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. చైనా దేశంలోని ఖింగ్ డావో నగరంలో ఈనెల 18 నుంచి 23 వరకు జరుగుతున్న అండర్-23 ఆసియా బీచ్ సెపక్ తక్ర ఛాంపియన్ షిప్-2024 టోర్నమెంట్ పాల్గొన్నారు. సెపక్ తక్ర ఆటలో అంచలంచెలుగా రాణించి జాతీయ జట్టు కెప్టెన్‌గా వెళ్లిన మధును క్రీడాకారులు, ప్రముఖులు అభినందిస్తున్నారు. సెపక్ తక్ర క్రీడా జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైన మధుపై ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...

జిల్లాలోని మారుమూల ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో కురువ బసవరాజు, సరస్వతిల దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరు ఆలూరులో రోడ్డు సైడ్ గోబీ, న్యూడిల్స్ (ఫాస్ట్ ఫుడ్) సెంటర్ నిర్వహిస్తూ పిల్లలను చదివిస్తున్నారు. కుమార్తె ఉషాకు పెళ్లి చేయగా చిన్న కుమార్తె ఉదయ్ తిరుపతిలో డిగ్రీ విద్యనభ్యసిస్తున్నారు. పెద్ద కుమారుడు కె.మధు తల్లిదండ్రుల చెంతనే ఉంటూ 8 నుంచి 10వ తరగతి వరకు సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివారు. ఆ సమయంలో పాఠశాలలో క్రీడా గురువు హనుమంతు రెడ్డి నేర్పించిన సెపక్ తక్ర క్రీడలో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆడుతూ ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చదువుతూ తల్లిదండ్రులు నిర్వహిస్తున్న గోబీ సెంటర్‌లో వారికి ఆసరాగా ఉంటున్నారు. జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు సిద్ధమయ్యారు. చైనాలోని కింగ్ డావోలో ఈనెల 18 నుంచి 23 వరకు జరుగుతున్న అండర్-23 ఆసియా బీచ్ సెపక్ తక్ర ఛాంపియన్ షిప్-2024లో భారత దేశం సెపక్ తక్ర జట్టుకు సారథిగా ప్రాతినిధ్యం వహిస్తూ పోటీల్లో రాణిస్తున్నారు.

జట్టుకు సారథిగా ఉంటూ సాధించిన పతకాలు

రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుచుకున్న పతకాలతో మధు

మధు 2014 నుంచి జిల్లాస్థాయిలో 20 సార్లకు పైగానే, రాష్ట్రస్థాయిలో 17 సార్లు, జాతీయ స్థాయిలో 7 సార్లు ఆడి మెడల్స్ సాధించారు. 2016 ధావనగిరిలో సిల్వర్ మెడల్, 2017 హిమాచల్ ప్రదేశ్‌లో గోల్డ్ మెడల్, 2018 అస్సాంలో బ్రాంజ్ మెడల్, 2019 హైదరాబాద్‌లో రెండు జట్లలో ఆడి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. 2024 ఆసియా బీచ్ సెపక్ తక్ర ఛాంపియన్ షిప్‌కు ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, ఈ క్రీడలో గెలుపొందుతారని తల్లిదండ్రులు, క్రీడా గురువు, మిత్రులు, బంధువులు అభినందనలు తెలిపారు.

క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం పొందాలి

- కె.మధు

సెపక్ తక్ర క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు ప్రోత్సహించిన గురువు హనుమంతు రెడ్డి, తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం పొందాలనేది నా జీవిత ఆశయం. నా తోటి క్రీడాకారులకు చేయూతనివ్వాలి.

బాబు పాలనలో రాష్ట్రం సుభిక్షం

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - నందవరం

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం నందవరం మండలం పూలచింత గురురాఘవేంద్ర ప్రాజెక్టు గంగవరం దగ్గర స్విచ్ ఆన్ చేసి పూలచింత చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ప్రతి రైతుకూ సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించి, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలు వేశారని చెప్పారు. గత వైసిపి హయాంలో నియోజకవర్గం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మరోవైపు దీపావళికి 'ఉచిత గ్యాస్' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతంలో తాను రైతుల కోసం ఎమ్మిగనూరులో ఆర్‌డిఎస్ ప్రాజెక్టును రూ.2 వేల కోట్లతో మంజూరు చేయించుకొస్తే గత వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరిట నాశనం చేసిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. టిడిపి మండల నాయకులు పుష్పావతి, గురురాజు దేశాయ్, మాచాపురం ఖాసీంవలీ, ముగతి ఈరన్న గౌడ్, చిన్న రాముడు, నారాయణరెడ్డి, బండే గురుస్వామి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

స్విచ్ ఆన్ చేసి నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

నివాళులర్పిస్తున్న సిబ్బంది

'ప్రతిభ'లో గురజాడ జయంతి

ప్రజాశక్తి - కౌతాళం

తెలుగు సాహిత్యంలో వాడుక భాషకు పట్టం కట్టాలని నినదించి, దానికి ఒరవడి దిద్దిన విశిష్ట రచయిత గురజాడ అప్పారావు అని తెలుగు ఉపాధ్యాయులు శిరీష, సునీల్ తెలిపారు. శనివారం కౌతాళంలోని ప్రతిభ హైస్కూల్‌లో గురజాడ అప్పారావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గురజాడ లాంటి రచయితలను మార్గదర్శకంగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత విలువలతో సమాజంలో జీవించాలని తెలిపారు. ఉపాధ్యాయులు భీమేష్, రాజు, విరుపాక్షి, ఈరన్న, శీను, శిరీష, సబిహా, ముంతాజ్, భారతి, పుష్ప పాల్గొన్నారు.

హాస్టల్‌లో సమస్యలు పరిష్కరిస్తాం

- నిలకడగా విద్యార్థుల ఆరోగ్యం - బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి

ప్రజాశక్తి - ఆదోని

సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చొరవ చూపుతామని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం ఆదోని పట్టణ శివారులోని ఇంద్రనగర్ సమీపంలో ఉన్న బీసీ బాలికల కళాశాల హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి నుంచి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏడుగురు విద్యార్థినులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తలనొప్పిగా ఉందని, కళ్లు తిరుగుతున్నాయని, కడుపులో వికారంగా ఉందనే కారణాలతో ఆస్పత్రిలో చేరినట్లు విద్యార్థినులు తెలిపారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసులు నాయక్‌ను సంప్రదించి, విద్యార్థుల అనారోగ్య పరిస్థితికి కారణాలు ఏమిటని అడిగారు. డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... రేకుల షెడ్డులో ఎక్కువ ఉష్ణోగ్రత ఉందని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. మురుగుదొడ్లు, స్నానపు గదులు పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థినులు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి తెచ్చారని అన్నారు. హెచ్‌ఇసి గ్రూపు చదువుతున్న విద్యార్థినులు మాత్రమే అస్వస్థతకు గురైనట్లు డిప్యూటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి ఆయన దృష్టికి తెచ్చారు. గురువారం అస్వస్థతకు గురైన ఇందు కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆమె పరిస్థితి బాగాలేదని, ఈ విషయం తెలిసి మిగతా విద్యార్థులు కూడా మానసిక ఆందోళనకు గురై అనారోగ్య పరిస్థితులకు కారణమై ఉంటుందని, ఏమీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మందులు ఇస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ వివరించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి విలేకరులతో మాట్లాడారు. హాస్టల్ నిర్వహణ పక్కా భవనంలోనే కొనసాగుతోందని, స్థలం చాలకపోవడంతో ఖాళీ స్థలంలో రేకుల షెడ్డు నిర్మించారని తెలిపారు. అందులో కూడా ఫ్యాన్లు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ... శుక్రవారం రాత్రి హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడామని, అక్కడ భోజన వసతి, తాగునీటి సమస్య ఉందని తెలిపారు. పట్టణంలోకి భవనం మార్చాలని విద్యార్థులు కోరారని చెప్పారు. శివారు ప్రాంతంలో హాస్టల్ ఉండడం వల్ల రాకపోకలు సాగించేందుకు కూడా సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం కళాశాల ఉందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ఎస్‌కెడి కాలనీలోకి మార్చాలని కోరారు. హాస్టల్‌లో తరచూ వైద్య శిబిరం నిర్వహించేలా వైద్యాధికారులను కోరుతున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ లక్ష్మి తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అక్కడికి చేరుకుని కుళాయి ద్వారా కలుషిత నీరు వస్తున్నాయని, ఫిల్టర్ ఏర్పాటు చేయాలని, తరచూ వైద్య శిబిరాలు నిర్వహించాలని డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జనసేన నాయకులు పులిరాజు, రేణు వర్మ, రాజశేఖర్, ప్రకాష్, శ్యామ్ విద్యార్థినులను పరామర్శించారు. ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కుళ్లాయప్ప, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరిమళ, నాయకులు ఉన్నారు.

విద్యార్థిని పరామర్శిస్తున్న వెంకట్ లక్ష్మి, నాయకులు

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న వెంకటలక్ష్మి

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI

I.A. No. 476/2024 IN M.V.O.P. No. 38/2020

S. Ashok Kumar ....Petitioner

Vs

Barma Peddaiah and another ...Respondents

NOTICE TO THE RESPONDENT NO. 1

To

Respondent No.1.

Barma Pedalah, S/o B. Brahmaiah, Hindu, Aged about 32 Years, Driver cum Owner of Mahindra Bolero bearing No. AP 21 TE 0135, H.No. 2-84, Main Bazar, Pendekal Village, Tuggali Mandal, Kurnool Dist.

Where as the above named petitioner filed petition Under Section 166 (1) (A) of Motor Vehicles Act for claiming compensation against you for the injuries sustained by the petitioner. Hence you are hereby required to appear before this court on 24.10.2024 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)

V. Lakshmaiah,
B. Com. B.L., Advocate,
Yemmiganur-518 360.
Kurnool Dist. A.P.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KALABURAGI

MVC NO.1252/2021

The Divisional Controller K.K.R.T.C. Kalaburagi Division-1 Kalaburagi, through Sunilkumar S/o Hanmanthrao Chandargi Age:52 Years, Occ: Divisional Controller, R/o.K.K.R.T.C. Kalaburagi Division-1 Kalaburagi. ..Petitioner.

V/S

1.Lakshmanna Boya (GSTIN O) Boya Lakshmanna Age:55 Years, Occ; owner of Lorry No. AP-21-TZ-2759, R/o. H.No.20-79 Kondapeta, Dhone, Dist: Kurnool-518222.

3. The Oriental Insurance Company Ltd., through its Divisional Manager, N.G. Complex, Opp:Mini Vidhan Soudha, Station Road, Kalaburagi ..Respondents.

TO,

The above name respondents No.1

Whereas, the above named petitioner has filed the petition at Princiapal Senior Civil Judge Kalaburagi for claiming the compensation amount for the damage of Bus by the road accident by the Lorry No.AP-21, TZ-2759 and you are owner of the said lorry. The summons issued through court and RPAD to you were returned un-served as not correct address.

Therefore, you are hereby directed to appear before the Hon'ble court in person or through a pleader on 10/10/24 at about 11.00 A.M. to answer the execution petition, if you fail to appear on the said date and time, the case will be heard and directed in your absence on merits. Given under my hand and seal of the court this the 17 day of Sep 2024.

By order of the court
Princiapal Senior Civil Judge at Kalaburagi
Chief Ministerial Officer.

J.B. Hundekar
Advocate
Kalaburagi

వేదవతి నిర్మాణానికి కృషి

- 'ఇది మంచి ప్రభుత్వం'లో ఎంపీ బస్తిపాటి నాగరాజు

ప్రజాశక్తి - ఆలూరు

నియోజకవర్గాన్ని కరువు నుంచి కాపాడేందుకు వేదవతి నిర్మాణానికి కృషి చేస్తామని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. శనివారం 'ఇది మంచి ప్రభుత్వం'లో భాగంగా మండలంలోని మొలగవల్లి గ్రామంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, టిడిపి నాయకులు వీరభద్ర గౌడ్‌లు కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్డు, రవాణా సౌకర్యాలు, ఇల్లు లేని వారికి టిడ్కో ఇల్లు అందిస్తామని తెలిపారు. వేదవతి, నగరడోన ప్రాజెక్టుల నిర్మాణానికి సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. ప్రభుత్వాస్పత్రి ముందు మండల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎంపిడిఒ అల్లా బకాష్, సర్పంచి మోహన్ రాజ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రామనాథ్ యాదవ్, సూరి, రాము యాదవ్, శీనప్ప, రంగస్వామి, మాణిక్య రెడ్డి, వెంకటేష్, మోకా మల్లయ్య, అంజినయ్య, గోపాల్, రామాంజినేయులు, మాణిక్య, యంకన్న, విద్యా కమిటీ ఛైర్మన్లు సురేష్, షేక్షావలీ, కిషోర్, హనుమప్ప, నాగేష్, ఈరన్న, చంద్ర, చాకలి గోపాల్, రామకృష్ణ, జలందర్, నెట్టేకల్లు, ఉసేన్, జనసేన నాయకులు చంద్రమౌళి, నాగరాజు, హరి, డీలర్ సూరి పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలోని కులుమాల గ్రామంలో రెండో రోజూ 'ఇది మంచి ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కులుమాల గ్రామంలో రూ.72.90 లక్షలతో జలజీవన్ మిషన్ పనులకు సంబంధించిన సంపు నిర్మాణానికి, గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ కుమారస్వామి, సిఐ గంగాధర్, ఇఒఆర్‌డి నాగేష్, వెలుగు ఎపిఎం ముక్కన్న, సర్పంచి బుడ్డన్న, చాంద్ బాషా, అబ్దుల్, చంటి, శ్రీనివాసులు, కృపానంద, నరసన్న, కురువ వెంకటేశ్వర్లు, రాముడు, టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, నాయకులు ఎన్వి రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, రంగస్వామి నాయుడు, రహమతుల్లా, అడ్వకేట్ చంద్ర, వెంకటేశ్వర్లు, మదీనా పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని జీవేశ్వర స్కూల్ గ్రౌండ్‌లో 1, 2, 3, 4, 30, 31, 32, 38, 39, 40, 41, 42వ వార్డుల్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ అనుపమ మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు. వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందజేసి ఉద్యోగులు భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి మాట్లాడారు. విజయవాడలో వరద బాధితులకు ఇబ్బందులు రాకుండా చంద్రబాబు బస్సులో ఉండి సేవలు అందించారని తెలిపారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ... ఇచ్చిన హామీ మేరకు రూ.4 వేల పింఛన్లు ఇస్తూ, మహిళలకు త్వరలోనే ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ పంపిణీకి చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, కౌన్సిలర్లు పద్మావతి, మహేశ్వరి, మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, నాయకులు వెంకటేష్, జయరామ్ ఉన్నారు.

దేవనకొండ : రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని టిడిపి జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి గుండ్లకొండ రామదాసు గౌడ్ తెలిపారు. మండలంలోని గుండ్లకొండ గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగి 100 రోజుల ఎన్‌డిఎ పాలన గురించి వివరించారు.

కౌతాళంలో 'ఇది మంచి ప్రభుత్వం' నిర్వహించారు. టిడిపి ఇన్‌ఛార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, జనసేన ఇన్‌ఛార్జి లక్ష్మన్న, బిజెపి ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్ రెడ్డిలు ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేసిన 100 హామీలను ప్రజలకు వివరించారు. మండలం నుంచి విజయవాడ వరద బాధితులకు రూ.11 లక్షలు అందించిన మండల, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అభినందనలు తెలిపారు. ఎంపిడిఒ సుబ్బరాజు, టిడిపి నాయకులు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, సతీష్ నాయుడు, సిద్ధప్ప, జనసేన మండల నాయకులు రామాంజులు, సౌద్రీ బసవ, మహాదేవ నాయుడు, ఎరిగేరి రామలింగ, లక్కే గోవిందు, బసవరాజు, గిడ్డయ్య పాల్గొన్నారు.

చిప్పగిరి : పరిపాలనలో అనుభవం ఉన్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని టిడిపి సీనియర్ నాయకులు కొండ కరి గోవిందు తెలిపారు. టిడిపి కార్యాలయంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్‌ను గోవిందన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. మండలంలోని పలు సమస్యలను ఎంపీ నాగరాజు, ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే జడ్‌పిటిసి ఎన్నికల్లో తాను చిప్పగిరి టిడిపి అభ్యర్థిగా బరిలో ఉంటానని, అందరూ సహకారం అందించాలని కోరారు. టిడిపి నాయకులు గుమ్మనూరు అంపయ్య, జనార్ధన్ స్వామి, భోగేష్ స్వామి, కొండా రామాంజనేయులు, కొండా రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే టిడిపి ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని కుందనగుర్తి గ్రామంలో ప్రజలకు వివరించారు. సర్పంచి కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. విద్యా కమిటీ ఛైర్మన్ కేసరి రామాంజనేయులు, స్పెషల్ ఆఫీసర్, ఎంఇఒ సావిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, డిజిటల్ అసిస్టెంట్ మారుతి పాల్గొన్నారు.

ఆలూరు : మొలగవల్లిలో మాట్లాడుతున్న ఎంపీ నాగరాజు

గోనెగండ్ల : సంపు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఆదోని మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న నాయకులు

కౌతాళంలో...

చిప్పగిరి : కుందనగుర్తిలో వివరిస్తున్న నాయకులు

దేవనకొండలో మాట్లాడుతున్న రామదాసు గౌడు

సమావేశంలో మాట్లాడుతున్న హేమలత, మారయ్య

ప్రజల దృష్టి మరల్చడానికే 'లడ్డు' వ్యవహారం

- ఎంపిపి హేమలత, వైసిపి మండల కన్వీనర్ మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రజల దృష్టి మరల్చడానికే తిరుపతి 'లడ్డు' వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని ఎంపిపి జూటూరు హేమలత, వైసిపి మండల కన్వీనర్ మారయ్య విమర్శించారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వందరోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్క పింఛను తప్ప ఇతర ఏ పథకాలూ అమలు చేయలేదని తెలిపారు. ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడినందువల్లే ప్రజల దృష్టి మరల్చడానికి తిరుపతి లడ్డు వ్యవహారం తెరపైకి తెచ్చారని చెప్పారు. వంద రోజుల పరిపాలన వారి నాయకులకు బాగుందని, ప్రజలకు మాత్రం పథకాలు అందలేదని తెలిపారు. ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోవడంతో ప్రజల్లో నైరాశ్యం పెరిగిపోయిందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల మనస్సును గెలుచుకోవాలని కోరారు. వైసిపి నాయకులు లాలుస్వామి పాల్గొన్నారు.

సంయమనం పాటించాలి

- లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్

బహుమతులు అందజేస్తున్న డాక్టర్ గోపీనాథ్

ప్రజాశక్తి - ఆదోని

సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుని, ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి కల్లోలం లేని సమాజ స్థాపనకు బాటలు వేయాలని లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. శనివారం లయన్స్ క్లబ్, అవోపా, వామ్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతేడాది సెప్టెంబర్ 21న ప్రపంచ శాంతి దినోత్సవంగా ప్రపంచమంతా జరుపుకుంటారని తెలిపారు. అనేక సదస్సులు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రపంచంలో శాంతి ప్రాముఖ్యతను తెలియజేస్తారని అన్నారు. ఆదోనిలోని గట్టు ప్రభుత్వ బాలికల పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి వంకదారు శ్రీనాథ్ గుప్తా, సభ్యులు వనపరాజు, అవోపా నుంచి వెంకటేశ్వర్లు, రఘు, మమతాశ్రీ, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణా రెడ్డి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఇందిర, జయప్రద, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ డోన్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు

ఐ.పి. నెంబరు 5/24

నాగేళ్ళ వేంకటరమణయ్య, వయస్సు 46 సం॥
తండ్రి నాగేళ్ళ క్రిష్ణమూర్తి, R/o. ఇంటి నెం. 8/124, ముల్లవీధి, మసీదు దగ్గర, వెల్దుర్తి గ్రామం & మండలం, కర్నూలు జిల్లా. ...అర్జీదారు/Debtor

-V/s-

R1. T. రంగయ్య, వయస్సు 55 సం॥లు
S/o. T. సుబ్బయ్య, R/o. బొమ్మిరెడ్డిపల్లి గ్రామం, వెల్దుర్తి మండలం, కర్నూలు జిల్లా.

R2. T. భాస్కరు నాయుడు, వయస్సు 70 సం॥లు
తండ్రి T. సుబ్బయ్య, R/o. బొమ్మిరెడ్డిపల్లి గ్రామం, వెల్దుర్తి మండలం, కర్నూలు జిల్లా.

R9. M. చిన్నజయన్న, వయస్సు 50 సం॥లు
S/o. M. తిప్పయ్య, R/o. బాలాజీ నగర్, కర్నూలు సిటి. మరియు జిల్లా.

R10. కటిక రమణ, వయస్సు 60 సం॥లు
S/o. గోవిందు, కొండపేట, డోన్ గ్రామం, మండలం, నంద్యాల జిల్లా.

R19. ఓంటెద్దు బండి వెంకటేశు, వయస్సు 48 సం॥లు
S/o. గోవిందు, కొండపేట, డోన్ గ్రామం, మండలం, నంద్యాల జిల్లా. ... రెస్పాండెంట్స్/Creditors

కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు మరియు నంద్యాల జిల్లా డోన్ గ్రామం మరియు మండలం గ్రామ ప్రజలకు, తెలియచేయడం ఏమనగా పై నెంబరు ఐ.పి. నెంబరు 5/24 అర్జీదారు నాగేళ్ళ వేంకటరమణయ్య, ఇంటి నెంబరు 8/124 ముల్లా వీధి, మసీదు దగ్గర, వెల్దుర్తి గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా నందు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేరు శనగ విత్తనంల వ్యాపారంలో వచ్చిన నష్టముల వలన తనను దివాళా దారునిగా తీర్మానం చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీ (ఐ.పి. పిటిషను) చేసినాడు. ఇందు పైన ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల 26-09-2024 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానిం చేయబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 26-09-2024

వెల్లుట్ల రామలింగయ్య
అర్జీదారుపరం అడ్వకేటు,
డోన్, నంద్యాల జిల్లా.
సెల్ నెంబరు : 9346438116